క్లుప్తంగా

కూలీలందరికీ పని కల్పించాలి

పీసీపల్లి: పని అడిగిన కూలీలందరికీ పని కల్పించాలని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. మండల పరిధిలోని తలకొండపాడులో ఉపాధి హామీ పనిని పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా కనీసం మూడు నుంచి ఐదు గంటలు పనిచేస్తే కనీస వేతనం రూ.300 అందుతుందన్నారు. పని ప్రాంతంలో మంచినీరు అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లు తీసుకోవాలన్నారు.

సచివాలయాలు ఆకస్మిక తనిఖీ

పీసీపల్లి: మండల పరిధిలోని తలకొండపాడు, మద్దపాడు సచివాలయాలను ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది హాజరు వేసి బయటకు వెళ్లి సొంత పనులు చూసుకుంటున్నారని, దీంతో పనులపై కార్యాలయాలకు వచ్చే అర్జీదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వసిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో వైష్ణవి కళాశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ విజయలక్ష్మి, అధ్యాపకులు

కనిగిరిరూరల్: డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఒకేషనల్ అగ్రి కల్చర్‌లో ఎల్లూరి రంజితా 319 మార్కులతో సాధించింది. బీఎస్సీ కంప్యూటర్‌లో తుపాకుల కృష్ణవేణి 375 మార్కులు, బీకాం కంప్యూటర్స్‌లో కామిరెడ్డి కళ్యాణి 343 మార్కులు, బీసీఏలో ఇండ్లా నందిని గోపాల్ 333 మార్కులు, బీఎస్సీ జువాలజీలో మాసిపోగు ప్రిన్సిసెస్ డైమండ్ 359 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



మాట్లాడుతున్న తహసీల్దార్ మంజునాథరెడ్డి

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలని తహసీల్దార్ డి.మంజునాథరెడ్డి, ఎంఈఓ జె.ప్రసాదరావు అన్నారు. మండలంలోని ఉప్పలపాడు ఎంపీయూపీ పాఠశాల వార్షికోత్సవం బుధవారం పాఠశాల హెచ్‌ఎం ఖాజారహంతుల్లా అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహసీల్దార్, ఎంఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యయొక్క ఆవశ్యతను గుర్తెరిగి పిల్లలకు కూడా విద్య ఆవశ్యకతను తెలిపి వారిని పాఠశాలలు పంపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీటీసీ బి.వెంగయ్య, చెరుకుపల్లి వెంకటరెడ్డి, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, శ్రీరామ పద్మావతి, యన్.సి.మాలకొండయ్య, షేక్.రజ్జబ్‌బాషా, ఎస్‌ఎంసీ చైర్మన్ మాలాలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి నమూనాలు సేకరించాలి



మట్టి నమూనాలు సేకరించే విధానంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

టంగుటూరు: మండలంలో 104 మట్టి నమూనాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయాధికారి స్వర్ణలత అన్నారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో మట్టి నమూనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షలు ఏ విధంగా నిర్వహించాలని వీఏఏలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం ఇన్‌చార్జి ఏడీఏ సుచరిత, ఏఎస్‌ఓ శ్రీవాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వీఏఏ పాల్గొన్నారు.

పేదలకు, వృద్ధులకు అన్నదానం

కనిగిరిరూరల్: సీఎస్‌పురం మండలం బొంతవారిపల్లికి చెందిన దుగ్గా రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు బుధవారం స్థానిక వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, సేవాహిత కార్యక్రమాలు చేశారు.



ఏరువారిపల్లిలో విద్యార్థిని మేడం లక్ష్మీ ప్రసన్నను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



పీసీపల్లిలో విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

పది ఫలితాల్లో సత్తా



లక్ష్మీ ప్రసన్న (586)



జూలి సాహనా (585)



ఎస్‌పూజిత (585)



తుమ్మా కార్తీక్ రెడ్డి (593)



తమటం గోవర్ధన్‌రెడ్డి (593)



ఎం మౌనిక (593)



ఏ ప్రశాంత్(592)



జీ అహల్య (592)



ఎస్‌కే జంషీర్ (592)



ఎస్ వివేకా నందరెడ్డి(593)



కంభం వెంకట శ్రావ్య(592)



పోకా షణ్ముఖ దీప(593)

కనిగిరిరూరల్: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. కనిగిరి మండలంలోని 15 ప్రభుత్వ, ఉన్నత, జెడ్పీ, మోడల్, కేజీబీవీ పాఠశాలల్లో 881 మంది పరీక్షలు రాయగా 668 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ యువీ నారాయణరెడ్డి తెలిపారు. కొత్త ఏరువారిపల్లికి చెందిన మేడం లక్ష్మీ ప్రసన్న 586 మార్కులు సాధించింది. ఆ పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. ఆ పాఠశాలకు చెందిన కె.మధు కిరణ్ 584, జి.మణికంఠ 578 మార్కులు సాధించారు. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం మహబూబ్ ముంతాజ్, ఉపాధ్యాయులు అభినందించారు. కనిగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 81 మంది పరీక్షలు రాయగా 56 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎం ఆనంద్ 568 మార్కులు సాధించారు. బాలికల జెడ్పీ హైస్కూల్ నుంచి ఎస్‌కే అయేషా 580 మార్కులు, ఎం అనీల్ శ్రావ్య 579 మార్కులు సాధించారు. చింతలపాలెం జెడ్పీహైస్కూల్ నుంచి కనమర్ల కళావతి 578 మార్కులు సాధించింది. తాళ్లూరు జెడ్పీహైస్కూల్ నుంచి పీవీ నాగచరణ్ 580 మార్కులు సాధించాడు. కంచర్లవారిపల్లి జెడ్పీహెచ్‌ఎస్ నుంచి ఏ నందిని 581 మార్కులు సాధించింది. గురువాజీపేట జెడ్పీ హైస్కూల్ నుంచి ఎస్ శివమణి 579 మార్కులు సాధించింది. గురుకుల పాఠశాల నుంచి ఎస్ పూజిత 585 మార్కులు, ఏపీ మోడల్ స్కూల్ నుంచి టి.జులీష్న 585 మార్కులు, టి.సంజయ్ కృష్ణ 580 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంఈఓ యు నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. పట్టణానికి చెందిన శ్రీ దుగ్గిరెడ్డి దీక్ష ఫలితాల్లో 595 మార్కులు సాధించారు.

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. గోమతి స్కూల్‌కు చెందిన తుమ్మా కార్తీక్‌రెడ్డి 593, తమటం గోవర్ధన్‌రెడ్డి 593, ఎస్‌కే నఫీజ్ బాషా 588, బీ సిసింద్రీ 586, వీ ప్రణమ్య 585, జీ హాసిని 585 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ బాలు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. మాంటిస్సోరి హైస్కూల్‌లో గుండ్లపాలెంకు చెందిన మాచేపల్లి మౌనిక 593 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ పీ పిచ్చిరెడ్డి తెలిపారు. ఆల్ఫా స్కూల్‌లో ఏ ప్రశాంత్ 592, జి.అహల్య 592, ఎస్‌కే జంషీర్ 592, యు యజ్ఞప్రియ 591, జి.ప్రమీల 590 మార్కులు సాధించినట్లు ఆల్ఫా విద్యాసంస్థల అధినేత జి. మాలకొండారెడ్డి తెలిపారు. ఎంహెచ్‌ఆర్ స్కూల్‌లో ఎస్ వివేకానందారెడ్డి 593, జీ ఏడుకొండలు 591, యు రామకృష్ణా 591, కే జశ్వంత్ 590 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ ఎం హనుమంతరావు తెలిపారు. హనీ ఐఐటీ అండ్ మెడికల్ ఫౌండేషన్ స్కూల్‌లో వెంకట శ్రావ్య 592 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ ఎం కృష్ణారెడ్డి తెలిపారు.



రాయళ్ల కాశీ జాహ్నవి(587)



పిన్నిక నాగరాజు (582)



జి.సాయిచేతన్ (592)



బత్తిని యశస్వి (581)

పామూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని చిలంకూరు, బొట్లగూడూరు జెడ్పీహెచ్‌ఎస్‌ల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారు. ఇంగ్లిష్ మీడియంలో మండలంలోని కంభాలదిన్నె జెడ్పీ హెచ్‌ఎస్‌కు చెందిన గుమ్మళ్ల స్నేహ 588 మార్కులు సాధించింది. లక్ష్మీనరసాపురం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి షేక్.నీహాన్ 577 మార్కులు సాధించింది. కేజీబీవీలో నాగప్రణవి 564/600 మార్కులు సాధించారు. పామూరు శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థిని పోకా షణ్ముఖదీప 593, ఆల్ఫా హైస్కూల్‌కు చెందిన జి.సాయిచేతన్ 592 మార్కులు సాధించారు. విద్యార్థులను ఎంఈఓ గరికపాటి కరుణకుమారి, సీపీ సీహెచ్.జయరామిరెడ్డి, హెచ్‌యంలు పి.మహబూబ్‌ఖాన్, సయ్యద్ ఇసాక్, కే.సజనలు అభినందించారు.

సీఎస్‌పురం(పామూరు): పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. పెదరాజుపాలెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని బత్తిని యశస్వి 582 మార్కులు, తెల్లగొర్ల సంజయ్ 571 మార్కులు సాధించారు. కేజీబీవీలో కె.వైష్ణవి 557 మార్కులు సాధించింది.

హనుమంతునిపాడు: పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 282 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 257 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో పెద్దగొల్లపల్లి జెడ్పీ హైస్కూల్, కేజీబీవీ బాలిక పాఠశాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. మహ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పిన్నిగా నాగరాజు 582 మార్కులు సాధించారు. ముక్కు చరితారెడ్డి 577, నలగాటి వీరశంకర్ 571 మార్కులు సాధించారు.

పీసీపల్లి: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా టాచారు. పెదయిర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన బి.మమత 587 మార్కులు సాధించింది. మురగని పాఠశాలకు చెందిన విష్ణుప్రియ 585, స్థానిక కస్తూర్బాపాఠశాలకు చెందిన శైలజ 580 మార్కులు సాధించింది. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన జీఎస్ శరణ్ 580 మార్కులు సాధించాడు. మండలం నుంచి 329 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 323 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓలు సంజీవ్, శ్రీనివాసాచారి తెలిపారు.

వెలిగండ్ల,(కనిగిరిరూరల్): ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. వెలిగండ్ల జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన డి.లక్ష్మీ జాహ్నవి 593 మార్కులు, రాయళ్ల కాశీ జాహ్నవి 587 మార్కులు సాధించారు. జెడ్పీహెచ్‌ఎస్ మొగుళ్లూరుకు చెందిన ఎస్ వెంకట సాయి ప్రమీల 586, సీహెచ్ నాయబ్ రసూల్ 571 మార్కులు సాధించారు.

సింగరాయకొండ: పదో తరగతి ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ అంజు పర్వీన్ 590 మార్కులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ రియా రిజ్వానా 584, అంబటి ఓం స్వరూపిణి 583 మార్కులు సాధించారు. పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నాయుడు నాగ ధనుష్ 583 సాధించాడు. మార్కులు సాధించాడు. ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అత్యధికంగా 576 మార్కులు, పాతసింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి 530 మార్కులు సాధించారు. పాఠశాలల వారీగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 75 మందికి 67 శాతం ఉత్తీర్ణతతో 50 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 105 మందికి 75 శాతం ఉత్తీర్ణతతో 79 మంది, పాతసింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12 మందికి 10 మంది, పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80 మందికి 75 శాతం ఉత్తీర్ణతతో 60 మంది, ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 81 మందికి 68 శాతం ఉత్తీర్ణతతో 55 మంది, గురుకుల పాఠశాలలో 84 మందికి 95 శాతం తో 80 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ ఫలితాలను విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

జరుగుమల్లి(సింగరాయకొండ): మండలంలో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. కామేపల్లి, జరుగుమల్లి, కె.బిట్రగుంట విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మల్లవరపు ప్రణీత 588 మార్కులు, కె.బిట్రగుంట కేజీబీవీకి చెందిన మేడికొండ ఐశ్వర్యయ్య 587 మార్కులు, కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జేవీఎల్ నిహారిక 584 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ బి.నాగేంద్రవదన్ అభినందించారు.

సింగరాయకొండ: పదో తరగతి ఫలితాల్లో స్థానిక శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన టి.వైష్ణవి 595 మార్కులు, పి.రేవంత్‌రెడ్డి 594 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వర్లు అభినందించారు.

పొన్నలూరు: పది ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని ఆరు ప్రభుత్వ జెడ్పీ పాఠశాలల్లో 232 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 209 మంది ఉత్తీర్ణత సాధించారు. విప్పగుంట జెడ్పీ పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించగా, పొన్నలూరు 91 శాతం, చెరువుకొమ్ముపాలెం 79 శాతం, చెన్నిపాడు 93 శాతం, ముండ్లమూరివారిపాలెం 90 శాతం, ముప్పాళ్ల జెడ్పీ పాఠశాల 83 శాతం ఉత్తీర్ణత పొందారు. మాలపాడు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 37 మందికి 36 మంది ఉత్తీర్ణత సాధించి 97 శాతం పొందారు. పొన్నలూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తర్ణత సాధించారు. ముండ్లమూరివారిపాలెం విద్యార్థిని తన్నీరు గాయత్రి 582 మార్కులు, పొన్నలూరు విద్యార్థిని పి.వెంకట రయ్య 577మార్కులు, మాలపాడు కేజీబీవీ విద్యార్థిని ఎస్ మల్లిక 576 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంఈఓలు హరిబాబు, రవిచంద్రబాబు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



మర్రిపూడిలో విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ, హెచ్‌ఎం

కొండపి: పదో తరగతి ఫలితాల్లో కె.ఉప్పలపాడు పాపారావు హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని వెంకట మోషిత కృష్ణశ్రీ(596), ఎల్ నేహా జెస్సి(593), బి.విష్ణు(591) మార్కులు సాధించారు. అదే విధంగా శాంతికేతన్ నుంచి నూరు శాతం ఉత్తీర్ణత సాధించగా వై సౌమ్య(588), జె.మేఘన(586), సీహెచ్ మణి, జి.మిషాయెల్ తియోఫిలాస్(585) మార్కులు సాధించారు. హ్యాపీ కిడ్స్ హైస్కూల్ నుంచి బి.పవన్‌కుమార్ (585), కె.బషిత(581), బి.యశస్విని(580) మార్కులు సాధించగా విద్యార్థులను కరస్పాండెంట్ అపర్ణ అభినందించారు. సహజానంద హైస్కూల్ నుంచి బి.సాయి చైతన్య(589), శ్రీధర్‌రెడ్డి(588), సాయి గౌతమ్(587) మార్కులు సాధించగా కరస్పాండెంట్ శ్రీనివాసరావు అభినందించారు.

కొండపి: మండలం నుంచి 552 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 515 మంది ఉత్తీర్ణులయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 88 మంది హాజరు కాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన పీవీ మహజశ్రీ 581 మార్కులు, బి.గంగా భవ్య 575 మార్కులు సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఐ చంద్రశేఖర్ 579, జెడ్పీ హైస్కూల్ నుంచి మృదుల 572 మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓలు అభినందించారు.

మర్రిపూడి: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన యు నీహారిక 586 మార్కులు సాధించింది. అదే పాఠశాలకు చెందిన యు తులసి(581), ఎం ప్రత్యూష 574 మార్కులు సాధించారు. కాకర్ల దీప్సికా ప్రైవేట్ పాఠశాలకు చెందిన దీపికారెడ్డి 587 మార్కులు సాధించింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.



కొండపిలో విద్యార్థులను అభినందిస్తున్న విద్యాశాఖాధికారులు



నూరుశాతం ఉత్తీర్ణత పొందిన పొన్నలూరు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



పీవీ హిమజశ్రీ (581)



కె.వెంకట మోషిత కృష్ణశ్రీ (596)



బి.సాయి చైతన్య (589)



షేక్ రియా రిజ్వానా (584)



నాయుడు నాగధనుష్ (583)



టి వైష్ణవి (595)



పి. రేవంత్‌రెడ్డి (594)



నిహారిక(584)



తన్నీరు గాయత్రి (582)



అంబటి స్వరూపారాణి(583)

వేలంలో 636 బేళ్లు కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలంలో 636 బేళ్లు కొనుగోలు చేసినట్లు వేల నిర్వహణాధికారి జి. సునీల్‌కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని చవటపాలెం, దాదానాయుడుపాలెం, రామాయపాలెం, కొండపి, దాసిరెడ్డిపాలెం, పోలిరెడ్డిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 813 బేళ్లను వేలానికి తీసుకురాగా 636 బేళ్లను కొనుగోలు చేసి 117 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.225, సరాసరి రూ.258.47పలికింది. వేలంలో 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన వేలంలో 503 బేళ్లు కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. క్లస్టర్ పరిధిలోని టంగుటూరు, జరుగుమల్లి, వావిలేటిపాడు, సాదువారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 737 బేళ్లను వేలానికి తీసుకురాగా 503 బేళ్లను కొనుగోలు చేసి 234 బేళ్లను తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.225, సరాసరి ధర రూ.255.63గా నమోదైంది. వేలంలో 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

కందుకూరు: జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని కోవూరు రోడ్డులో గల ప్రకాశం పంతులు విగ్రహం వద్ద నుంచి పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన చేశారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కరుడుగట్టిన ఉగ్రవాదులు అమాయకులైన ప్రజలపై కాల్పులు జరిపి బలితీసుకోవడం దారుణమన్నారు. ఇటువంటి చర్యలను దేశం మొత్తం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తోందని, ఉగ్రవాదాన్ని అంతమొందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉగ్రవాదులను ప్రభుత్వం వదిలిపెట్టదని వివరించారు. ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జొన్నాదుల రాఘవయ్య, బీజేపీ అనుబంధ సంఘం ఎస్‌టీఐడబ్ల్యూ నాయకుడు గంగవరపు రామారావు, పట్టణశాఖ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాదరావు, కో కన్వీనర్ జొన్నాదుల సురేష్, ప్రధాన కార్యదర్శులు మురళీధర్, పాణ్యం గాంధీ, చల్లా వెంకటరాజా, కూడిపూడి డేవిడ్, కరుణ, డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, మంచిరాజు మురళీమోహన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నీటి తొట్టెలను సద్వినియోగం చేసుకోవాలి



వెంకుపాలెంలో నీటి తొట్టెను ప్రారంభిస్తున్న ఏపీడీ భాస్కరరావు

పొన్నలూరు: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో నిర్మిస్తున్న పశువుల నీటి తొట్టెలను పశుపోషకులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీడీ భాస్కరరావు అన్నారు. మండలంలోని వెంకుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెలను బుధవారం ఏపీడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేత కోసం పొలాలకు వెళ్లే పశువులతో పాటు వేసవి కాలంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం గ్రామాల్లో నీటి తొట్టెలను నిర్మిస్తుందన్నారు. పశుపోషకులు నీటి తొట్టెలను ఉపయోగించుకోవాలన్నారు. ఏపీఓ సుధాకర్, టీఏ అనిల్, ఈసీ కోటేశ్వరరావు, సర్పంచ్ మల్లికార్జునరావు, తానికొండ మహేంద్ర, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

కనిగిరిరూరల్: ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరవ తరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు బుధవారం స్థానిక దేవాంగ నగర్ ఉర్దూ పాఠశాలలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చేతుల మీదుగా పెన్నులు, ప్యాడ్‌లు, నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం దీవెన, ఉపాధ్యాయులు, గుడ్ హెల్ప్ ప్రతినిధి మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రుణాలకు మే 10లోపు దరఖాస్తు చేసుకోవాలి

ఉలవపాడు: షెడ్యూల్డు కులాల వారికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే లోన్ల కోసం అర్హులైన వారు మే 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ విజయ సూచించారు. ఉలవపాడు మండలానికి 29 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. స్థానికులై ఉండి 21 ఏళ్లపైబడి 50 ఏళ్లలోపు వయసు ఉండాలని తెలిపారు. ఆధార్‌కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. వీరు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.